ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం

• సమన్వయకర్త టీఎన్.దీపిక


రహమత్‌పురంలో పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న హిందూపురం సమన్వయకర్త టీఎన్.దీపిక

హిందూపురం: రాష్ట్రంలో అర్హులైన కుటుంబాలన్నిం టికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రహమత్‌పురంలో ఇన్‌చార్జి ఫరూక్ అధ్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథ కాలు, ప్రజలకు చేసిన మేలు వివరించారు. అనం తరం సమన్వయకర్త టీఎన్.దీపిక మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు కుల, మత రాజకీయ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తు న్నట్లు తెలిపారు. తాను ప్రజల వద్దకు వెళ్లినప్పుడు ప్రతి ఇంటి వద్ద హారతులతో స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో జగనన్న పాలనపై నమ్మకం, సంతోషం కనిపిస్తున్నాయన్నారు. తిరిగి జగనన్నే 2024లో కూడా అధికారంలోకి రావాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని తెలిపారు. అలాగే హిందూపురంలో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు వెళ్తామన్నారు. తాము ఓట్లు వేయించుకుని ప్రజలకు కనిపించకుండా షూటింగ్‌లు, రాజధానులకు పరిమి తమయ్యే నాయకులం కాదన్నారు. నిరంతరం స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసే వారినే ప్రజలు కోరుకుంటున్నారనే విషయం ప్రజల ఆదరణతో స్పష్టం అవుతోందన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

ప్రజల సమస్యలు వందశాతం పరిష్కరించడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోం దన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని సమన్వయకర్త దీపిక తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కరించాలన్న లక్ష్యంతో గడప గడ పకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టామన్నారు. సచివాలయ సిబ్బంది, గృహసారథులు, నాయకులు పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతోందన్నారు. వందకు వందశాతం సమస్యల పరిష్కారమే జగనన్న ధ్యేయ మన్నారు. వార్డులో రూ.20 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రానున్న ఎన్ని కల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరామి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫిర్దోస్, కౌన్సిలర్లు షాజియా, శివ, ఆసిఫ్, నాగేంద్రమ్మ, మల్లికార్జున, నాగేంద్ర బాబు, మల్లికార్జున గౌడ్, గిరి, అయూబ్, రహమత్ బి, నాయకులు మహేష్, నాగరాజు, వెం కటేష్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాషద్, పట్టణ ఏ.బి బ్లాక్ మైనారిటీ కన్వీనర్లు షాజహాన్, అయూబ్ బేగ్, మహిళా బ్లాక్ కన్వీనర్ భాను, కో–ఆప్షన్ మెంబర్ కాంతమ్మ, వార్డు ఇన్‌చార్జ్‌లు మల్లికా భాను, కవిత, చాంద్ బాషా, దాదు, నాగరాజు, రాంమూర్తి, మస్తా న్, కవితరెడ్డి, భారతి, బాబా, మున్సిపల్ అధికా రులు, వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కొల్హాపురి మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు


రత్నగిరిలో కొల్హాపురి మహాలక్ష్మీదేవికి పూజలు చేయిస్తున్న సమన్వయకర్త శాంతమ్మ

రొళ్ల: మండలంలోని రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీదేవి ఆలయాన్ని వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త జోళదరాశి శాంతమ్మ గురువారం సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాద లతో ఆమెకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి కుంకుమార్చన, అంకురార్పణ ఇతరాత్ర పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదం అందించారు. అతర్వాత గ్రామాల్లోని పురా తన కళ్యాణి బావులు, జైనదేవాలయం, సుబ్రహ్మణ్య స్వామి, కోట బురుజు, కోట ముఖ ద్వారం ఇతరత్ర వాటిని పరిశీలించి, రత్నగిరి చరిత్ర గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజవంశీకుడు దొర రంగప్పరాజు స్వగృహంలో తేనీటి విందుకు హాజర య్యారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, వైఎస్ ఎం పీపీ నాగరాజు, సర్పంచ్ చిన్నరంగప్ప, మడకశిర టౌన్ కన్వీనర్ పుట్టకామప్ప, రత్నగిరి, గుడ్డగుర్కి ఎంపీటీసీలు జగదీష్‌బాబు, లింగరాజు, వైఎస్సా ర్‌సీపీ సీనియర్ నాయకులు విజయరంగేగౌడు, సిద్ధరామప్ప, హెక్బల్ బాషా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం


వెంకటరమణపల్లిలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న శ్రీచరణ్ రెడ్డి

గోరంట్ల: వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుందామని ఆ పార్టీ నేత శ్రీచరణ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం శెట్టిచిన్నంపల్లి, నల్లన్నప ల్లి, వెంకటరమణపల్లి, పెరమాళ్లపల్లిలో పార్టీ మం డల కన్వీనర్ లక్ష్మీనరసప్ప ఆధ్వర్యంలో పార్టీ శ్రేణు లతో కలిసి చరణ్‌రెడ్డి ఆత్మీయ పలకరింపు కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరించారు. పేదలు మరింత అభివృద్ధి చెందలంటే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సా ర్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలే జయరాంనాయక్, మైనా ర్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్‌సాహెబ్, ఏడీసీసీ బ్యాంకు డైరెక్టర్ పాటూరిశంకరరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ మాజీ సభ్యుడు గంపల వెంకటరమణారెడ్డి, గోరంట్ల మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు నూర్‌మ హమ్మద్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, సర్పంచులు అశ్వర్థ రెడ్డి, ప్రభాకరరావు, నాయకులు ఉమాశంకరరెడ్డి, లక్ష్మీనరసప్ప, చౌడిరెడ్డి, రాజేష్, శివరాంప్రసాద్, హైదరవలి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం


మడకశిరలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


పరిగిలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

హిందూపురం అర్బన్: ఓటు హక్కు నమోదుకు ఇం కా అవకాశం ఉందని బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ పేర్కొన్నారు. గురువారం బిట్స్ కళాశాలలో ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.

లేపాక్షి: మండల వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఓటు ప్రాధాన్యత, విశిష్టతపై తహసీల్దార్ బాబు అవగాహన కల్పిం చారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

పరిగి: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు సౌజన్యలక్ష్మి గురువారం ఓటరు దినోత్సవంపై సిబ్బంది, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. డిప్యూటీ తహసీల్దారు లక్ష్మీనరసింహం, సీనియర్ అసిస్టెంట్ మురళి, గ్రంథాలయాధికారులు విజయ కుమారి, లక్ష్మీప్రసన్న, వీఆర్వోలు, పాల్గొన్నారు.

గోరంట్ల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురు వారం తహసీల్దార్ రంగనాయకులు ఆధ్వర్యంలో జాతీయ ఓటరు నమోదు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది, ప్రజలతో ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుం డా తమ ఓటును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ తహసీల్దార్ రెడ్డి శేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అమరాపురం: ఓటు హక్కును సద్వినియోగం చేసుకో వాలని తహసీల్దార్ రమేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాయం ఆవర ణలోనూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు విలువ, దాని ఏవిధంగా ఉపయోగించుకోవా లి, ఓటు హక్కుపై వివరించారు. అనంతరం ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.

రొళ్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లతో కలిసి రెవెన్యూశాఖ సిబ్బంది సీహెచ్‌సీ ఆవరణ ముందు భాగం నుంచి గ్రామ పుర వీధుల గుండా వైఎస్సార్ సర్కిల్ ఆవరణ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీటీ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

మడకశిర: మడకశిరలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి వైఎస్‌ఆర్ సర్కిల్ వరకు విద్యా ర్థులు ర్యాలీ నిర్వహించారు. వైఎస్‌ఆర్ సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేసి, విద్యార్థుల చేత అధి కారులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ హసీనా సుల్తానా, ఎన్నికల విభాగం అధికారి మారుతీప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ బాలాంజనే యులు, ఎంఈఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ..

హిందూపురం టౌన్: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని తహసీ ల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన కూడళ్లలో విద్యా ర్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు ప్రాముఖ్యతను తహసీల్దార్ స్వర్ణలత వివరించారు. ఆదే విధంగా బీజేపీఎం ఆధ్వర్యంలో నూతన ఓటర్ల సమ్మేళన కార్యక్రమాన్ని స్థానిక బాలాజీ, సప్తగిరి డిగ్రీ కళాశాలల్లో నిర్వహించారు.

దేశ నిర్మాణంలో యువతదే కీలకపాత్ర

పావగడ: దేశ నిర్మాణంలో యువతదే కీలకపాత్ర అని తహసీల్దార్ వరదరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో ఆయన మాట్లా డుతూ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యం లో యువకులు అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రామాంజిని మాట్లాడుతూ ఎన్నికల్లో ఉత్తమ అభ్య ర్థిని ఎన్నుకోవడంలో ఓటర్లదే కీలకపాత్ర అన్నారు. అధ్యాపకుడు కేబీ రాఘవేంద్ర ఎన్నికల శిరస్తదారు ప్రతాప్ పాల్గొన్నారు.

పెనుకొండ: ఓటు ఎంతో పవిత్రమైనదని సబ్ కలెక్టర్ అపూర్వభరత్ పేర్కొన్నారు. పట్టణంలోని సబ్ కలె క్టర్ కార్యాలయంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఓటు ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.


పావగడ: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

క్లుప్తంగా

ఈ-క్రాప్ నమోదు


వేరుశనగ పంటలో ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏఓ తిమ్మప్ప

మడకశిరరూరల్: మండలంలో ఈ ఏడాది బోరుబావుల కింద రబీలో రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలను ఆర్బీకే సిబ్బం ది రైతుల పొలాలను సందర్శించి ఈ -క్రాప్ నమోదు చేస్తున్నారని ఏఓ తిమ్మప్ప తెలిపారు. గురువారం ఏఆర్ రొప్పం గ్రామ సచివా లయం పరిధిలో రైతు పంట పొలాల్లో నమోదు చేస్తున్న ఈ- క్రాప్ బుకింగ్ నమో దును ఏఓ తిమ్మప్ప పరిశీలించారు. కార్యక్ర మంలో ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకోండి


కె.శివరం పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీపీ ఈరన్న

అమరాపురం: ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను ఎనిమిదో తరగతి విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ ఈరన్న, ఎం ఈఓ 2 వెంకటరమణనాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కె.శివరం, అమ రాపురం ఉన్నత పాఠశాలలో వేర్వేరుగా విద్యా ర్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడాలంటే ట్యాబ్‌లు చాలా అవసరమ న్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. అనం తరం 120 ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్య క్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, వైస్.ఎంపీపీ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

గుడిబండ: అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ రాధమ్మ, ఎంపీడీఓ రామారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా అన్నీ సచివాలయల్లో ఘనంగా నిర్వహించారన్నారు. కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్, జేసీఎస్ కన్వీనర్ శివకు మార్, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్ర, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ మెంబర్ తౌసీఫ్ పాల్గొన్నారు.

సరిహద్దు చెక్‌పోస్ట్‌లో విస్తృత తనిఖీలు



కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

చిలమత్తూరు: మండలంలోని 44వ నంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద గురువారం పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో జిల్లా పోలీసు యంత్రాంగం కర్ణాటక నుంచి మద్యం, నగదు అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించింది. స్థానిక పోలీసులు, సెబ్ పోలీసులు ఉమ్మడిగా తనిఖీలు చేపట్టారు. కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. కర్ణాటక మద్యం కనిపిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

నేడు మంత్రి పర్యటన

పెనుకొండ: పట్టణంలో శుక్రవారం ఉదయం రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పెనుకొండ నియోజకవర్గ సమన్వయ కర్త ఉషశ్రీచరణ్ పర్యటించనున్నారు. 1వ వార్డు నుంచి 20వ వార్డు వరకు పర్యటించి ప్రజలతో సమావేశమవనున్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి కార్యాలయ వర్గాలు కోరాయి.

ఫైలేరియా నివారణకు చర్యలు


ఫకారం గ్రామంలో రక్త పరీక్షలు చేస్తున్న వైద్యులు

గుడిబండ: మండలంలోని ఫకారం గ్రామంలో డా.సౌందర్య, షమీవుల్లా ఆధ్వర్యంలో ఫైలే రియా వ్యాధిపై నివారణకు గురువారం చర్యలు చేపట్టారు. 305 మందికి రక్త పరీక్షలు చేశారు. సీహెచ్‌ఓలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశావర్కర్లు, ఆరోగ్య కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

చింత ఫలసాయం వేలం

అగళి 201: మండలంలోని ఇరిగేపల్లి, రాగి నింగనపల్లి పంచాయతీలోని చింత ఫల సాయాన్ని గురువారం గ్రామ సచివాలయం లో అధికారులు వేలం వేశారు. ఇరిగేపల్లిలో చింత చెట్లను గిరిష రూ.45వేలు, నంద రాజనపల్లి చింత చెట్లను ఈరగాటప్ప రూ. 22,500, రాగినింగనపల్లిలో చింత చెట్లను ఈరప్ప 95 వేలు, హనుమనపల్లి చింత చెట్లను ఈరప్ప 7 వేలు, మధూడి చింత చెట్లను రమేష్ 81,000 లకు దక్కించుకు న్నారన్నారు. చింత ఫలసాయం ద్వారా ఇరిగేపల్లి పంచాయతీకి 67,500, రాగినింగన పల్లి పంచాయతీకి 1,02,000, మధూడి పం చాయతీకి 81,000 ఆదాయం వచ్చింద న్నారు. సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వ్యాపారులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీలకు దుస్తుల అందజేత


దుస్తులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం: మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డు మహిళా మండలి గ్రూపు మెప్మా ఆర్పీలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ దుస్తులు అందజేశారు. కొత్త సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుం టూ తనవంతుగా అక్కచెల్లెమ్మలకు చిన్న బహుమతి అందిస్తున్నానని చెప్పారు. మెప్మా ఆర్పీలకు సొంత ఖర్చులతో దుస్తు లకు అందించి గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో 6వ వార్డ్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి మల్లికా భాను, మెప్మా సిబ్బంది, ఆర్పీలు మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్డీటీ గృహాలు ప్రారంభం


నూతన గృహాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అమరాపురం: మండలంలోని బసవనపల్లిలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 23 గృహాలను స్పాన్సర్లు గురువారం ప్రారంభించారు. ఆర్డీటీ రీజ నల్ డైరెక్టర్ మల్లికార్జున, ఏటీఎల్ సావిత్రి మాట్లా డుతూ గత ఏడాది ఆర్డీటీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరు పేదలను గుర్తించి, వారికి నూతనంగా గృహాలు మం జూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2,85,000 వెచ్చించి మొత్తం 23 ఇళ్లను నిర్మించి నట్లు తెలిపారు. గురువారం నూతన ఇళ్లను దత్తత తీసుకున్న వారి చేతుల మీదుగా ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థ అందిస్తున్న ఆర్థిక సహకారంతో పిల్ల లను బాగా చదివించాలన్నారు. కార్యక్రమంలో సీఓ చంద్ర, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కరియమ్మ, దొడగాటమ్మ ఉత్సవాలు ప్రారంభం


చిక్కదకులో దేవతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

అమరాపురం: మండలంలోని హాలుకూరు పొలి మేరలో వెలసిన దొడగాటమ్మ, కరియమ్మ ఉత్స వాలు గురువారం సాయంత్రం ఘనంగా ప్రారం భమయ్యాయి. పావగడ తాలుకా నిడగల్లులో వెలసిన మారెమ్మదేవి, దొడగాటమ్మ, కరియమ్మ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గురు దేవప్ప, కార్యదర్శి రామన్న కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

పెనుకొండ సీఐగా యుగంధర్

పెనుకొండ: స్థానిక సర్కిల్ కార్యాలయంలో నూతన సీఐగా యుగంధర్ గురువారం బాధ్య తలు స్వీకరించారు.ఇక్కడ ఉన్న సీఐ రాజా రమేష్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో యుగంధర్ బాధ్యతలు చేపట్టారు. సర్కిల్ పరిధిలో అసాం ఘిక కార్యకలాపాలు జరగకుండా కఠినంగా వ్యవ హరిస్తానని తెలిపారు. ఎస్‌ఐలు, సిబ్బంది సీఐని కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

రిజిస్ట్రేషన్లపై అవగాహన

పెనుకొండ: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యా లయంలో గురువారం రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై సబ్ రిజిస్ట్రార్ కుమార్‌స్వామిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ నెల 27 నుంచి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలాలను రిజిస్ట్రే షన్ చేయించి ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో రిజి స్ట్రేషన్ ప్రక్రియ ఎలా చేపట్టాలి అన్న అంశంపై సచివాలయ సిబ్బందికి అధికారులు అవగా హన కల్పించారు.

వైభవంగా చండికా హోమం

పావగడ: పట్టణంలోని బనశంకరి ఆలయంలో బనద పున్నమి రోజును పురస్కరించుకుని ప్రముఖ వేద పండితుడు అనంతరాం భట్ నేతృత్వంలో చండికా హోమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని 1116 నిమ్మకాయలతో అలంకరించారు. గత 5 రోజులుగా విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు తరలి వచ్చారు.

సేవా దృక్పథం అలవర్చుకోండి

పెనుకొండ: విద్యార్థులు సేవా దృక్పథం అలవ ర్చుకోవాలని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు పేర్కొ న్నారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో గురు వారం చెరువుగేరి, తోటగేరి, గగన్‌మహల్ ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ ఎస్ఎస్ విద్యార్థులు సేవా భావంతో ఆదర్శం గా నిలవాలన్నారు. కార్యక్రమంలో పురావస్తు, ప్రదర్శన శాఖ ఉమ్మడి జిల్లాల ఏడీ రజిత, పీఓ రంగనాయకులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ యశోద పాల్గొన్నారు.

అర్చకుడికి పట్టాభిషేకం

అమరాపురం: మండల కేంద్రంలోని కోట వీధిలో వెలసిన గ్రామ దేవత చోళమాంబదేవి అమ్మవారి ప్రధాన అర్చకుడిగా శ్రీనివాస్‌కు ఆలయ కమిటీ అధ్యక్షులు శివకుమార్, గౌం చికారి సిద్దప్ప, సమక్షంలో పట్టాభిషేకం నిర్వ హించారు. కరణం సుహాస్, యాజమానులు, పుల్లికుంట, అమరాపురం, వీరాపురం, బంగారు పాళ్యం, మద్దనకుంట ప్రజలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల బైక్ ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గుడిబండ: మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నియోజక వర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప అధ్వ ర్యంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ గెలుపునకు ప్రతి ఒక్క నాయకుడు, ప్రజాప్రతినిధులు,కార్యక ర్తలు కలసికట్టుగా పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెం డా ఎగరవేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి శివకుమార్, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఆడుదాం-ఆంధ్రా జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక


జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన మణూరు జట్టు


జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులతో అధికారులు

మడకశిరరూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళా శాలలో గురువారం జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల్లో మణూరు సచి వాలయం జట్టు విజయం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికయ్యిందని గ్రామ కార్యదర్శి ఆనంద్‌కుమార్, పీఈటీ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో అమరాపురం జట్టుపై 24 పరుగులతో మణూరు జట్టు విజయం సాధించిందన్నారు. కార్యక్రమంలో పీఈటీలు, గ్రామ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు కలిపి విద్యార్థులు

రొద్దం: ఆడుదాం ఆంధ్రా పోటీల్లో కలిపి గ్రామ సచివాలయ పరిధిలోని క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పంచాయతీ కార్య దర్శులు మోహన్‌రాజ్, సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం పెనుకొండలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా ఖోఖో పోటీల్లో వారు విజేతలుగా నిలిచారన్నారు. వారు త్వరలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

క్షేత్రస్థాయిలో ఉపాధి పనుల పరిశీలన

మడకశిరరూరల్: మండలంలో అమిదాలగొంది పంచాయతీలో జరిగిన ఉపాధిహామీ పనులను సామాజిక తనిఖీ బృందం సభ్యులు గురువారం తనిఖీ చేశారు. క్షేత్ర స్థాయిలో పనుల తనిఖీ పూర్తి చేసి, అనంతరం సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించి వివరాలు వెల్లడిస్తామని తనిఖీ బృం దం సభ్యులు తెలిపారు.

పారదర్శకంగా ఉపాధి పనులు

మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు పనులు పారదర్శ కంగా జరిగాయని ఎంపీపీ కవిత, సర్పంచ్ గీత తెలిపారు. అమిదాలగొంది సచివాలయాన్ని వారు సందర్శించి, సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజా సమస్యలు, తాగునీటి సమస్యలను అడిగి తెలును కున్నారు. అనంతరం సామాజిక తనిఖీపై సభ్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీకాంత్‌గౌడ్, సచివాలయ ఉద్యోగులు, సామాజిక తనిఖీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'

రొద్దం: కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ అన్నారు. గురువారం చెరుకూరు, చిన్నమంతూరు గ్రామ పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహిం చారు. ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులకు వివరించారు. పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాఖల అధికారులు, బీజేపీ మండలాధ్యక్షుడు నీరుగంటి వేణుగోపాల్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

హిందూపురం టౌన్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురు వారం తహసీల్దార్ కార్యాలయం వద్ద పెన్షనర్లు నిరసన తెలిపారు. సమస్య లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ స్వర్ణలతకు అందజేశారు. పెండిం గ్‌లో ఉన్న డీఆర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు అన్ని గుర్తింపు పొందిన ఆస్పత్రుల్లో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌జీఓ తాలుకా అధ్యక్షుడు నరసింహులు, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జమ్మన్న, జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు ఓబులేషు, ట్రెజరర్ నరసింహులు, సభ్యులు రామకృష్ణ, సూర్యనారాయణ, వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

హిందూపురం టౌన్: ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూపురం ప్రాంతంలో పాతికేళ్లుగా ఇల్లు లేని నిరుపేదలు అద్దె ఇళ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అలాం టి వారికి స్థలాలు ఇవ్వాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ మాట్లాడు తూ.. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో అర్హులైన వారందరికీ ఇప్పటికే నివేశన స్థలాలు ఇచ్చామన్నారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే అర్హత ఆధారంగా తప్పక మంజూరు చేస్తామన్నారు.